మెరిసిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు



డి.దుర్గాప్రసాద్, బైపీసీ- 968 | ఎం.రామలక్ష్మి, ఎంపీసీ- 428 | ఎం.కావ్య (ఎంపీసీ- 961) | టి.ఇక్షిత (బైపీసీ 954) | పి.అఖిల (ఎంపీసీ 939) | డి.దివ్య (ఎంపీసీ-946)
డి.స్రవంతి (సీఎస్ఈ-956) | ఎస్.సౌజన్య (ఎంపీసీ 454) | పూర్ణిమ, బైపీసీ- 938 | జశ్వంత్, మెకానికల్ ఆటోమొబైల్- 954 | తస్లిమా, హెచ్ఈసీ- 952 | వెంకటలక్ష్మి, బైపీసీ- 951
లిల్లీ, ఎంపీసీ- 936 | ఎస్.జ్యోతిక (ఎంపీసీ-969) | ఎస్.ప్రమీల, పి.గాయత్రి (ఎంపీసీ- 452/470) | జి.తులసిశ్రీ (ఎంపీసీ 461/470) | బి.సౌమ్య (ఎంపీసీ 960/1000) | చందక రేష్మ (ఎంఎల్‌టి 961)

దత్తిరాజేరు: ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు సత్తా చూపారు. అధిక శాతం ఉత్తీర్ణత సాధనతో పాటు కార్పొరేట్ కళాశాలల విద్యార్థులను మించి మార్కులు సాధించారు.

- దత్తిరాజేరు మండలం షికారుగంజి ఏపీ మోడల్ స్కూల్‌కు డి.దుర్గాప్రసాద్ సెకెండియర్ బైపీసీలో 968/1000 మార్కులు, ఎం.రామలక్ష్మి ఫస్టియర్ ఎంపీసీలో 428/470 మార్కులు సాధించారు. వీరిని ప్రిన్స్‌పాల్ ప్రసన్నలక్ష్మి, అధ్యాపకులు అభినందించారు. అలాగే, దత్తిరాజేరు కేజీబీవీ నుంచి ఫస్టియర్ పరీక్షలు రాసిన 28 మందికి 19 మంది, సెకెండియర్‌లో 30కి 30 మంది ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ శివజ్యోతి తెలిపారు.
- **గుర్ల:** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో గుర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 96 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ ఆర్.సురేష్‌కుమార్ శనివారం తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 138 మందికి 132 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధంచారన్నారు.
- **బొండపల్లి:** దేవుపల్లి కేజీబీవీ నుంచి ఫస్టియర్ ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరైన 32 మందిలో 31 మంది ఉత్తీర్ణులయ్యారు. కె.కళ్యాణి బైపీసీలో 421 మార్కులు సాధించింది.
- **వేపాడ:** బక్కునాయుడుపేట ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో శతశాతం ఫలితాలు సాధించారు. ఇంటర్ ఫస్టియర్‌లో 75 మందికి 75 మంది, సెకండియర్‌లో 62 మందికి 62 మంది ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ యు.ఉషారాణి తెలిపారు. అధిక మార్కులు సాధించిన ఎం.కావ్య, టి.ఇక్షిత, మామిడి సిరివెన్నెల, ఎస్.సౌజన్యను అభినందించారు.
- బక్కునాయుడుపేట ఆదర్శపాఠశాలలో ఫస్టియర్‌లో 75 మందికి 67 మంది, సెకెండియర్‌లో 61 మందికి 60 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు తెలిపారు. ఎంపీసీలో దమ్ము దివ్య 946/1000, బైపీసీలో పి.అఖిల 939/1000, సీఈసీలో కె.లత 763/1000 మార్కులు సాధించారన్నారు. ఫస్టియర్ ఎంపీసీలో వి.లోకేశ్ 456/470, కె.సంధ్య 446/470, బైపీసీలో 416/440 మార్కులు సాధించారన్నారు.
- వేపాడ కేజీబీవీ బాలికలు ఫస్టియర్‌లో 39కి 39 మంది, సెకెండియర్‌లో 18కి 18 మంది ఉత్తీర్ణులైనట్టు ప్రిన్సిపాల్ కిరణ్మయి తెలిపారు. సెకెండియర్‌లో సీఎస్ఈలో డి.స్రవంతి 956/1000, ఫస్టియర్ ఎంపీహెచ్‌డబ్ల్యూలో బి.హారిక 491/500 మార్కులు సాధించారన్నారు.
- వేపాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్‌లో 92.86శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.అప్పారావు తెలిపారు.
- *గంట్యాడ:* ఇంటర్ ఫలితాల్లో గంట్యాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. కేజీబీవీకి చెందిన పూర్ణిమ బైపీసీలో 938/1000 మార్కులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన డి.జశ్వంత్ మెకానికల్ ఆటోమొబైల్ విభాగంలో 954/1000 మార్కులు, తస్లిమా హెచ్ఈసీలో 952/1000 మార్కులు సాధించారు. మోడల్ స్కూల్‌కు చెందిన కె.వెంకటలక్ష్మి 951/1000, జి.లిల్లీ ఎంపీసీలో 936/1000 మార్కులు సాధించారు.
- **గజపతినగరం :** గజపతినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ ఇంటర్ వృత్తి విద్యాకోర్సుల్లో పి.శ్రావన్‌కుమార్ 942/1000, కార్తీక్ 940/1000 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ ప్రకాష్‌రావు పట్నాయక్ తెలిపారు.
- **లక్కవరపుకోట:** ఎల్.కోట కేజీబీవీకి చెందిన ఎస్.జ్యోతిక ఎంపీసీ గ్రూప్‌లో 969 మార్కులు సాధించి ప్రత్యేకాధికారి ప్రవీణ అభినందనలు అందుకుంది. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎస్.ప్రమీల, పి.గాయత్రిలు 470 మార్కులకు 452 మార్కులు సాధించారు.
- **కొత్తవలస:** కొత్తవలస కేజీబీవీకి చెందిన జి.తులసిశ్రీ ఫస్టియర్ ఎంపీసీలో 461/470 మార్కులు సాధించినట్టు ప్రత్యేకాధికారి విజయకుమారి తెలిపారు. సెకెండియర్ ఎంపీసీలో బి.సౌమ్య 960/1000 మార్కులు సాధించింది.
- **గజపతినగరం రూరల్:** మరుపల్లి కేజీబీవీకి చెందిన ఫస్టియర్ విద్యార్థులు 26మందికి 18 మంది, సెకెండియర్‌లో 20 కింది 16 మంది ఉత్తీర్ణులైనట్టు ప్రత్యేకాధికారి హైమావతి తెలిపారు. బి.రమాదేవి ఎంపీసీలో 929 మార్కులతో మెరిసింది. ఫస్టియర్ ఎంపీసీలో జి.భవానీ 457, వి.తులసి 443 మార్కులు సాధించారన్నారు. ఆదర్శపాఠశాలకు చెందిన పి.శ్రావ్య ఎంపీసీలో 944, ఆర్.హారిక 936 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ నారాయణరావు తెలిపారు.
- **చీపురుపల్లిరూరల్:** చీపురుపల్లి జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు చిప్పాడ వదుబాబు ఎంపీసీలో 884, బోడ హాసిని బైపీసీలో 902 మార్కులు, చందక రేష్మ ఎంఎల్‌టీ గ్రూపులో 961 మార్కులు, ఫస్టియర్ ఎంఎల్‌టీ గ్రూపులో యల్లంటి వరలక్ష్మి 474 మార్కులు సాధించారు. చీపురుపల్లి కేజీబీవీకి చెందిన ఫస్టియర్ బాలికలు 39 మందికి 33 మంది ఉత్తీర్ణులయ్యారు. సెకెండియర్‌లో 32 మందికి 30 మంది పాసయ్యారు.

రాణించిన కేజీబీవీ విద్యార్థులు



పి.ధనలక్ష్మి (944) | ఎన్.కావ్య(935) | ఎన్.కుమారి (484) | ఆర్.రోహిణి (482)

గుర్ల: ఇంటర్మీడియట్ ఫలితాల్లో గుర్ల కేజీబీవీ బాలికలు ఉత్తమ మార్కులు సాధించారని ఎస్ఓ జానకి తెలిపారు. ఫిజియోథెరపీ ద్వితీయ సంవత్సరంలో శతశాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. పి. ధనలక్ష్మి (944), ఎన్.కావ్య(935), పి.కృష్ణవేణి(933) మార్కులు సాధించారు. మొదటి ఏడాదిలో ఎన్.కుమారి(484), ఆర్.రోహిణి(482), కె.శ్రావణి (476) మార్కులు సాధించారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

బొండపల్లి: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి పార్టీ నాయకులంతా సమన్వయంతో పని చేయాలని మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య సూచించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఇటీవల నియమితులైన గొల్లుపాలెం గ్రామానికి చెందిన మూకల వెంకట చలంనాయుడు విజయనగరంలో అప్పలనరసయ్యను శనివారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేయాలని అప్పలనరసయ్య ఆయనకి సూచించారు. రాచకిండాం పీఏసీఎస్ మాజీ చైర్మన్ గొల్లు సతీష్, నాయకులు కిలపర్తి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన పుణ్యగిరి విద్యార్థులు



కొట్యాడయోగిని (983) | ఎం.హేమలక్ష్మి (980) | కె.పుష్ప (980) | ఎం.ఎర్నమ్మ (987) | జి.దేవి (982) | ఎస్.ప్రియాంక (976) | ఎం.మోహన్‌రావు (934) | కె.శేఖర్ (463)
జి.సురేష్ (457) | బి.భాను (452) | ఎస్.రమాదేవి (435) | ఎం.లోహిత (435) | దేవిప్రియ (430) | ఎస్.వాసవి (458) | ఓ.వరలక్ష్మి (479)

శృంగవరపుకోట: పట్టణంలోని పుణ్యగిరి జూనియర్ ప్రైవేటు కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ ఇంగ్లిష్ మీడియం విద్యార్థినులు కొట్యాడ యోగిని 983, ఎం.హేమలక్ష్మి 980, కె.పుష్ప 980, బైపీసీ విద్యార్థినులు ఎం.ఎర్నమ్మ 987, జి.దేవి982, ఎస్.ప్రియాంక 976, సీఈసీ విద్యార్థి ఎం.మోహన్‌రావు 934 మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

జూనియర్ ఇంటర్‌లో..

ప్రథమ సంవత్సరం ఆంగ్లమాధ్యమంలో ఎంపీసీ విద్యార్థులు కె.శేఖర్ 463, జి.సురేష్ 457, బి.భాను 452, బైపీసీలో ఎస్.రమాదేవి 435, ఎం.లోహిత 435, పి.దేవీప్రియ 430, హెచ్ఈసీ విద్యార్థిని ఓ.వరలక్ష్మి 479, సీఈసీ విద్యార్థిని ఎస్.వాసవి 458 మార్కులు సాధించారు. వీరిని పుణ్యగిరి విద్యాసంస్థల అధినేత ఎల్.సత్యనారాయణ అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన గాయత్రి కళాశాల



టి.గౌతమ్ (988) | ఆర్.సింధూజ (986) | ఎస్.జశ్వంత్ (465)

బొండపల్లి: మండలంలోని గొట్లాం గ్రామంలోని గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనిబరిచారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ బి.మురళి శనివారం తెలిపారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో టి.గౌతమ్ 988 మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచాడు. కె.గౌతమ్ 986 మార్కులు సాధించాడు. బైపీసీలో ఆర్.సింధూజ 986 మార్కులతో కాలేజ్ ఫస్ట్ వచ్చింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఎస్.జశ్వంత్ 465 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు అభినందించారు.

వివేకానంద విజయకేతనం



బి.కుమారి (985) | ఎ.కీర్తన (985) | సి.హెచ్.జితేంద్ర(984) | అమర్‌కుమార్ (982)
డి.సాయి భార్గవి (987) | కె.ఎర్నిమేఘన (987) | కె.సత్యకావ్య (986) | సాయిజ్యోత్స్న (982)
బి.కావ్య (458) | పి.శిరీష (457) | పి.భాగ్యశ్రీ (456) | ఎస్.నవ్య (432)
డి.గుణశ్రీ (432) | జె.యమున (431) | ఆర్.సంధ్య (428)

శృంగవరపుకోట: కొన్ని దశాబ్దాలుగా ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటుతున్న స్థానిక వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు మరోమారు ఇంటర్ ఫలితాల్లో విజయకేతనం ఎగరేశారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ ఇంగ్లిష్ మీడియంలో విద్యార్థులు బి.కుమారి 985, ఏ.కీర్తన 985, సీహెచ్. జితేంద్ర 984, అమర్ కుమార్ 982, బైపీసీలో డి.సాయి భార్గవి 987, కె.ఎర్నిమేఘన987, కె.సత్యకావ్య 986, సాయిజ్యోత్స్న 982 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు.

జూనియర్ ఇంటర్ ఫలితాల్లో..

ఎంపీసీ ఇంగ్లిష్ మీడియంలో విద్యార్థులు బి.కావ్య458, పి.శిరీష457, పి.భాగ్యశ్రీ 456, బైపీసీలో ఎస్.నవ్య 432 , డి.గుణశ్రీ 432, జె.యమున 431, ఆర్.సంధ్య 428 మార్కులు సాధించారు. వీరిని వివేకానంద విద్యాసంస్థల అధినేత సీహెచ్.ఆర్.కె.ప్రసాద్ అభినందించారు.

'చైతన్య' జోరు..



ఏ.మహాలక్ష్మి (978) | ఎల్.కోమలి (975) | వి.రాధిక (444) | జె.చిత్రహాసిని (464) | పి.లీల (463) | ఆర్.మౌర్యకృష్ణ (424)

శృంగవరపుకోట: స్థానిక చైతన్య జూనియర్ కళాశాల ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ జె.సంతోష్‌కుమార్ తెలిపారు.ద్వితీయ సంవత్సరంలె ఎంపీసీ విద్యార్థిని ఏ.మహాలక్ష్మి 978, బైపీసీ విద్యార్థిని ఎల్.కోమలి975, ఎంపీహెచ్‌డబ్ల్యూ విద్యార్థిని వి.రాధిక 444 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విద్యార్థులు జె.చిత్రహాసిని 464, పి.లీల 463, బైపీసీలో ఆర్.మౌర్యకృష్ణ 424 మార్కులు సాధించారు. వీరిని చైతన్య విద్యాసంస్థల అధినేత రెడ్డి వెంకన్న అభినందించారు.

గొట్లాం శ్రీ గాయత్రి కళాశాల ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న శ్రీ గాయత్రి కళాశాల కరస్పాండెంట్ జగదీశ్వరి, ఎరుకునాయుడు

బొండపల్లి: గొట్లాంలోని శ్రీగాయత్రి కళాశాలలో ఇంటర్ పరీక్షల ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని ఆ కళాశాల కరస్పాండెంట్ జి.జగదీశ్వరి, డైరెక్టర్ జి.ఎరుకునాయుడు తెలిపారు.ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఎస్.అనసూయ 987 మార్కులతో కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఏ.రమ్య 985 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరం బైపీసీలో కె.నిహారిక 981 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, డి.నీరజ 969 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో బి.శివకేశవ్ 465 మార్కులు, బైపీసీలో వి.శృతి 434 మార్కులతో కళాశాల ఫస్ట్ వచ్చారు. విద్యార్థులను కళాశాల ఏఓ జి.రాఘవ, అధ్యాపకులు అభినందించారు.

ఉత్తమ 'ప్రతిభ'



మీనాక్షి కుమారి (970) | జి.దేవి (959)

గజపతినగరం: స్థానిక ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని ఆ కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసరావు తెలిపారు. సెకెండియర్ ఎంపీసీలో విద్యార్థిని మీనాక్షి కుమారి 970 మార్కులు, బైపీసీలో జి.దేవి 959 మార్కులు సాధించిందని చెప్పారు.

సాయిసిద్ధార్థ విజయ దుందుభి..

గజపతినగం: స్థానిక సాయిసిద్ధార్థ కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో సత్తాచాటారని ఆ కళాశాల కరస్పాండెంట్ ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. ప్రథమ ఇంటర్ ఎంపీపీ గ్రూపులో పి.శేఖర్ 462 ,పి.పూజిత 458, జి.గీతిక 454, టి.రోహిత్ 454 మార్కులు సాధించారు.అలాగే ప్రథమ సంవత్సరం బైపీసీలో విద్యార్థినులు ఝాన్సీ 427, మౌనిక 418 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సర ఎంపీసీలో శీర రమ్య 985 ,బి.వెంకటగుప్త 983 ,షేక్ అమీనా 980, కట్టమూరి కీర్తి 983, బైపీసీలో సుంకరి దీపిక 983, ఎస్.అనూష980, ఎం. హేమ 974, ఎస్.శ్రావణి 964 మార్కులు సాధించారు.

చీపురుపల్లి విద్యార్థుల హవా



పి.వైష్ణవి (464) | ఆర్.రోహిత్ (463) | కె.రేచల్‌జ్యోతి (433) | సంగీతలక్ష్మి సాహి (929)

చీపురుపల్లి రూరల్: స్థానిక శ్రీనివాస జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారని ఆ కళాశాల యాజమాన్యం తెలిపింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో పి.వైష్ణవి 464 మార్కులు, ఆర్.రోహిత్ 463 మార్కులు సాధించారు. బైపీసీలో కె.రేచల్ జ్యోతి 433 మార్కులు సాధించింది.

- శ్రీ ఆదిత్య జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎంపీసీలో విద్యార్థినులు ఎస్.ఝాన్సీ, బి.సాయిలక్ష్మి 462 మార్కులతో కళాశాల టాపర్లుగా నిలిచారు.సెకెండియర్ ఎంపీసీలో పి.వైష్ణవి 989 మార్కులు, ఎం.తులసి 987 మార్కులు సాధించారు. అలాగే పట్టణానికి చెందిన విద్యార్థిని కోసూరు సంగీతలక్ష్మీసాహి ద్వితీయ సంవత్సరం బైపీసీలో 929 మార్కులు సాధించింది.